





కడియపులంక శ్రీసత్యదేవ (పుల్లా చంటియ్య) నర్సరీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రకాల 15వేల మొక్కలతో యోగాంధ్ర కూర్పు ఏర్పాటు చేశారు. యోగాపై అవగాహన కల్పించేదుకు దీన్ని తీర్చిదిద్దామని నర్సరీ అధినేత పుల్లా పెద సత్యనారాయణ తెలిపారు

అన్నదాత సుఖీభవకు కోత

- 1.14 లక్షల మంది అర్హులు
- జిల్లాలో రైతులు 2.5లక్షలుపైమాటే
- కౌలు రైతులకు పూర్తిగా ఎగనామం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రైతులు ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై రైతులు పెట్టుకున్న ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు జల్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది గడిచినా సూపర్ సిక్స్ పథకాల్లో రైతులకు లబ్ధిచేకూరే ఈ పథకం పట్టాలెక్కలేదు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఎట్టకేలకు తాజా ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికే ఈ పథకం ఫలాలు అందజేస్తానని హామీ ఇచ్చింది. అయితే ఆచరణలో నిబంధనల పేరుతో కొర్రీలు విధించింది. కౌలు రైతులకు పూర్తిగా ఎగనామం పెట్టింది. గత రబీ సీజన్‌లో కనీస మద్దతు ధర కూడా దక్కక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఖరీఫ్ పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సాగు పెట్టుబడిగా అన్నదాత సుఖీభవ పథకంతో ఏడాదికి రూ.20 వేలు ఇస్తామంటూ ప్రచారం చేసి తొలి ఏడాదిలోనే హామీని తుంగలో తొక్కేశారు. తాజాగా పిఎం కిసాన్ మొత్తాన్ని మినహాయించి రూ.14 వేలు మూడు విడతల్లో ఇస్తామని ఇటీవల చంద్రబాబు ప్రకటించారు. అయితే ఏ విడతలో ఎంత ఇస్తారు.. అసలు పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన రోజే ఇస్తారా? లేదా? అనే విషయంలో నేటికీ స్పష్టత ఇవ్వలేదు.



కౌలు రైతులు అనర్హులే...

జిల్లాలో సుమారు 2.50 లక్షల మంది రైతులు సాగుపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. వీరిలో సగానికి పైగా కౌలురైతులే సాగుదారులుగా ఉన్నారు. వీరందరూ అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులంటూ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 1.32 లక్షల మంది అన్నదాత సుఖీభవకు దరఖాస్తు చేసుకున్నారు. వివిధ రకాల కారణాలు చూసి వారిలో 1.14 లక్షల మందిని మాత్రమే అర్హులుగా తేల్చారు. ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ ఇస్తామని హామీలిచ్చినా నిబంధనల పేర కొద్ది మందికే అమలు చేస్తున్నారు. చివరికి గత ప్రభుత్వంలోని అర్హుల్లో సుమారు 30 వేల మందిని తొలగించారు. 2014 ఎన్నికల్లో రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని నాడు ప్రకటించి ఆచరణలో పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. తొలుత సంపూర్ణ రుణమాఫీ అని ప్రచారం చేసి, అధికారంలోకి రాగానే ఒక కమిటీ వేసి నిబంధనలు పెట్టి కొర్రీలు వేసి లక్షల మంది రైతులను తొలగించారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని తిరిగి ఇస్తానని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిజం ధనలు పెట్టి బంగారాన్ని వేలంవేసి నాడు టిడిపి ప్రభుత్వం విమర్శలపాలైంది. నేడు అన్నదాత సుఖీభవకు ఇలాగే కొర్రీలు పెట్టడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2581 మంది రైతులకు ఈ కేవైసి పెండింగ్

ఈ పథకంలో అర్హత సాధించేందుకు రైతులు ఇకెవైసి తప్పక చేయించుకోవాలి. ఇందు కోసం రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వేలిముద్ర వేయాల్సి ఉంది. బ్యాంకుతో అనుసంధానమైన మొబైల్ నెంబర్‌కు ఒటిపి వస్తుంది. దీన్ని చెప్పాల్సి ఉంటుంది. వీటిపై అవగాహన లేక వేలాది మంది రైతులు వేలిముద్ర వేయలేదు. సర్కారు నిర్లక్ష్యం కారణంగా 2,518 మంది రైతులు నేటికీ ఇకెవైసిని పూర్తి చేయించుకోలేదు. జిల్లాలో అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం రైతు కుటుంబానికి ఒక్కరికి మాత్రమే సంవత్సరానికి రూ.20 వేలు మూడు దఫాలుగా పిఎం కిశాన్‌తో కలిపి అందించనున్నారు. ప్రకటించిన సాయం ఎప్పుడిస్తుందో తెలియక దయనీయ స్థితిలో రైతులు ఉన్నారు.

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ ఫలాలు



అర్హులందరికీ అన్నదాత సుఖీభవ ఫలాలు అందేచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 1,14,346 మంది రైతులను అర్హులుగా గుర్తించాం. వీరిలో 2,581 మంది రైతులకు ఇకెవైసి పూర్తి చేయాల్సి ఉంది. వీటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము. కౌలు రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు. మరో విడదతో ఈ పథకం ఫలాలు అందించే అవకాశం ఉంది. ఆదాయ వ్యత్యాసాల నేపథ్యంలో ప్రతి ఏటా అర్హుల సంఖలో హెచ్చుతగ్గులు రావడం పరిపాటి.

- ఎస్ మాధవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

యోగాడే కోసం సెలవులు ఇవ్వడం దారుణం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

యోగా డే సందర్భంగా 8 జిల్లాల బస్సులను తరలించడం, విద్యాసంస్థలకు మూడు రోజులు సెలవు ఇవ్వడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ప్రధాని మోడీ ఆధ్వర్యంలో విశాఖలో యోగా డేను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి జనాలను తరలించేందుకు 8 జిల్లాల్లోని విద్యాసంస్థల బస్సులు, ఆర్‌టిసి బస్సులను తీసుకెళ్లారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలకు విద్యాసంస్థలకు గురువారం, శుక్రవారం, శనివారం సెలవు ప్రకటించారన్నారు. ఈ ఏడాది పూర్తయ్యేలోపు ఉపాధ్యాయులకు వర్కింగ్ డేస్ తగ్గిపోవడం వల్ల సిలబస్‌ను వేగంగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఒక్కరోజు జరిగే యోగాడే వేడుకల కోసం విద్యార్థులకు మూడు రోజులు సెలవు ప్రకటించడం సరికాదాన్నరు. రాష్ట్రంలో చాలా చోట్ల పోటీ పరీక్షలు జరుగుతున్నాయని, డిఎస్‌సి, అడ్మిషన్ వర్క్‌లు జరుగుతుండగా ఆర్‌టిసి బస్సులను ప్రజలకు అందుబాటులో లేకుండా తరలించడం దారుణమన్నారు. యోగ డే వేడుకలను నిర్వహించడానికి ఖాళీ ఉన్న ముఖ్యమంత్రికి విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగుల వెతలపై చర్చించడానికి సమయం లేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇలాంటి వేడుకలను జరపడం కోసం విద్యార్థులను, ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ వస్తున్న సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. తొలగించిన 5వేల మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ ప్రకటనలో విడుదల చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వై.భాస్కర్, జిల్లా సహాయక కార్యదర్శి కె.జ్యోతి ఉన్నారు.



తుప్పల్లో పడి ఉన్న చెత్త రిక్షా

నిరుపయోగంగా చెత్త వాహనాలు

పర్యవేక్షణ లేక పాడవుతున్న వైనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామ పంచాయతీలో చెత్త వాహనాలు నిరుపయోగం పడిఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణా లోపం కారణంగా వాహనాలు పాడవుతున్నాయి. గతంలో చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన చెత్త రిక్షా గ్రామంలోని పోలవరం స్పెషల్ కలెక్టర్ కార్యాలయం వద్ద చెత్తకుప్పలో దర్శనమిస్తుంది. అలాగే ధవళేశ్వరం పంచాయతీ ఆవరణలో ట్రాక్టర్ నాలుగు చక్రాలు విప్పి పక్కన వదిలేయడంతో నిరుపయోగంగా మారింది. సాధారణంగా, మరమ్మతులకు గురైన వాహనాలను పంచాయతీ ఆవరణలో భద్రపరిచి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. ఒకవేళ వాహనం పనికిరాని స్థితికి చేరుకుంటే, దానిని నిబంధనల ప్రకారం డిస్పోజల్ చేసి, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలి. కానీ ధవళేశ్వరం పంచాయతీ అధికారులు ఈ నిబంధనలను తుంగలో తొక్కి, వేల రూపాయల విలువైన ప్రజాధనాన్ని చెత్తపాలు చేస్తున్నారు.

28న కొవ్వూరులో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి -కొవ్వూరు

రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఈనెల 28న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. పలు ప్రముఖ కంపెనీలలో 750 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ మేళా నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించారు. ఎంపిపి కాకర్ల నారాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె.సునీత, సూర్యదేవర రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు

22న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఈనెల 22న గోపాలపురం 33/11 కెవి సబ్ స్టేషన్ 11 కెవి పరిధిలోని ఇండస్ట్రియల్ కన్స్యూమర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. సత్య సాయి ఇండస్ట్రియల్ ఫీడర్ ఆర్‌డిఎస్-ఎస్ వర్క్ నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. అలాగే ఆర్‌డిఎస్‌ఎస్ న్యూ బ్రేకర్ వర్క్ ఎరక్షన్ నిమిత్తం సాయంత్రం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు గోపాలపురం 33/11 కెవి సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దీని పరిధిలో ఉన్న వినియోగదారులు సహకరించాలని కోరారు.

వర్గీకరణ అమలు పట్ల హర్షం

ప్రజాశక్తి -కొవ్వూరు

ఉద్యోగోన్నతుల్లో ఎస్‌సి వర్గీకరణను అమలు చేయాలని ప్రభుత్వం జిఒ జారీ చేయడం పట్ల ఎపి మాదిగ ఉద్యోగుల జెఎసి హర్షం వ్యక్తం చేసింది. కొవ్వూరు పట్టణంలో కెజిఎం పాఠశాలలో శుక్రవారం మాదిగ జెఎసి నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జెఎసి నాయకులు కొడమంచిలి సత్యనారాయణ, దున్న దుర్గారావు, బొలిపో మధుశేఖర్, జొన్నకూటి ప్రసాద్, తిగిరిపల్లి సల్మాన్ రాజు, పెనుమాక జయరాజు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల ఫెడరేషన్ నాయకుడు బలుపు మధు శేఖర్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

సత్యసాయి కార్మికుల వేతన కష్టాలు

18 నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పురుషోత్తపట్నంలో శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 53 మంది కార్మికులకు వేతన కష్టాలు తొలగట్లేదు. 18 నెలలుగా వేతనాలు లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుటుంబాలు సైతం పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని సుమారు 5 మండలాల్లోని 85 గ్రామాలకు నిరంతరాయంగా తాగునీరు సరఫరా అవుతోంది. ఇందులో కార్మికుల పాత్ర కీలకంగా ఉంది. వారు పస్తులతో ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నారు. కాని ప్రాజెక్టు యాజమాన్యం మాత్రం వారి కష్టాలను తీర్చట్లేదు. 18 నెలలుగా వేతనాలు రాకపోవడంతో అప్పులు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రస్తుతం అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొంది. సమ్మెలు, ధర్నాలు చేసిన సమయంలో అరకొర జీతాలు ఇస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని కార్మికులు వాపోతున్నారు.

వేతనాల సమస్యతో పాటు, ప్రాజెక్టు నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారిందని కార్మికులు చెబుతున్నారు. చెడిపోయిన పంపులు, మోటార్లు, తుప్పుబట్టిన పైపులైన్లు, ఎక్కడికక్కడ లీకులతో ప్రాజెక్టు పనులు సక్రమంగా జరగడం లేదని ఆవేదన చెందుతున్నారు. జీతాలు లేకపోయినా, చెడిపోయిన యంత్ర సామగ్రితోనే పనులు చేయాల్సి వస్తుండటంతో తమ కష్టాలు రెట్టింపయ్యాయని కార్మికులు తెలిపారు.

పిల్లల ఫీజులకు కూడా డబ్బులు లేని దుస్థితి

ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభం కావడంతో, తమ పిల్లలను బడుల్లో చేర్పించడానికి ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని కార్మికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ దుర్భర పరిస్థితుల నుంచి తమను కాపాడాలని, బకాయిపడ్డ పూర్తిస్థాయి వేతనాలను వెంటనే అందించాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను వేడుకుంటున్నారు. వేతనాలతో పాటూ చట్టపరంగా తమకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నారు.



సత్యసాయి మంచినీటి పథకం

ప్రభుత్వానికి నివేదిక పంపించాం

కార్మికుల జీతాలకు సంబంధించి రూ.కోటి వరకూ చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపించాము. నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నిధులు మాత్రం ఇంకా జమకాలేదు. త్వరలోనే జమయ్యే అవకాశం ఉంది. నిధులు జమ కాగానే కార్మికులకు వేతనాలు చెల్లిస్తాం.

- ఎంవి.రామకృష్ణ, ఎఇ, ఆర్‌డబ్ల్యుఎస్

గ్రామాల్లో విచ్చలవిడిగా సారా అమ్మకాలు

ప్రజాశక్తి- గోకవరం

గ్రామీణ ప్రాంతాల్లో పల్లెల్లో నాటు సారా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. బహిరంగానే అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మండలంలోని 14 పంచాయతీలు, 28 గ్రామీణ ప్రాంతాల్లోనూ సారా అమ్మకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. స్థానికంగానే కాకుండా ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా నాటుసారా గ్రామాలకు సరఫరా అవుతుందని పలువురు మహిళ చెబుతున్నారు. చెక్ పోస్టులను దాటుకుని మరీ సారా తరలించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఎక్సైజ్ అధికారులుకు సమాచారం ఇచ్చినప్పటికీ కాలయాపన చేస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలూ ఉండట్లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలతో పాటూ యువత సారాకు బానిసవుతున్నారని, కుటుంబాలు శిథిలమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో సారా విక్రయాలను అరికట్టాలని కోరుతున్నారు.



లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా జయరాజు

ప్రజాశక్తి -కొవ్వూరు

కొవ్వూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా పెనుమాక జయరాజును ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా యాగంటి చలపతిరావు. కోశాధికారిగా పాలడుగుల లక్ష్మణరావు, జాయింట్ కార్యదర్శిగా నాళం వీర వెంకట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి సర్వేశ్వర రావు, ఎమ్‌డి.హుస్సేన్, మెంబెర్ షిప్ చైర్మన్‌గా నామన బుల్లిరాజు, ఎల్‌సిఎంఎఫ్ చైర్మన్‌గా మద్దిపాటి సత్యనారాయణ, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా పాలెంపాటి చినబాబు చౌదరి, సర్వీస్ చైర్ పర్సన్‌గా కంటమని రామకిషోర్, మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ చైర్మన్‌గా మద్దుకూరి రవిప్రసాద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన పాలక వర్గం త్వరలోనే ప్రమాణ స్వీకారం చేస్తుందని ప్రస్తుత చైర్మన్ మద్దిపాటి సత్యనారాయణ తెలిపారు.



పెనుమాక జయరాజు

ఎన్ఎంఎంఎస్‌కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

గతేడాది డిసెంబర్‌లో జరిగిన నేషనల్ మెన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ధవళేశ్వరం గ్రామంలోని ఎర్రకొండపై గల ఎంపిపి యుపి పాఠశాలకు చెందిన ముగ్గురు ఎనిమిదో తరగతి విద్యార్థులు ఎంపిక్యారు. కేశవరపు చారిక, పేరపు పావని, మర్రి బాలాజీ ఎంపికైన వారిలో ఉన్నారు. వీరికి ఏటా ఒక్కొక్కరికి రూ.12వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌ను అందిచనుంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకోవాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తోందని హెచ్ఎం ఇ.ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇటువంటి పరీక్షల్లో విజయం సాధించడానికి వీరు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలను ఆరో తరగతి నుంచి పదో తరగతికి అప్‌గ్రేడ్ చేశారని, తరగతులు కూడా ప్రారంభించామని హెచ్ఎం తెలిపారు.



స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులు

కార్టూ'నిజం'



రుతుపవనాల కదలికలో ఆలస్యం

జిల్లాలో పలుచోట్ల యోగాంధ్ర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆసనం, శ్వాస ప్రక్రియ, ధ్యానం మూడు కలిపిందే యోగా అని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం గోదావరి మహా పుష్కర వనం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాంధ్ర సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, ఎంఎల్‌సి సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాపై ఒక రోజుకే పరిమితం కాకుండా, ప్రభుత్వం ప్రతిరోజు ప్రతి ఒక్క రికి అవగాహన కల్పిస్తోందన్నారు. అందరి జీవితాల్లో యోగా ఒక భాగమై ఉండాలన్నారు. ఎంఎల్‌సి సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి ఆక్సిజన్ ఇవ్వాలనే ఉద్దేశంతో గతంలో రాష్ట్రాల్లో కొన్ని జిల్లాలను ఎంపిక చేసి 2014లో రూ.5 కోట్లతో ఆటవీశాఖ ఆధ్వర్యంలో గోదావరి పుష్కర వనాన్ని ఏర్పాటు చేశామన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటేఊ యోగా చేయాలన్నారు. ఈ సందర్భంగా ఛీఫ కన్జర్వేటర్ మూర్తి మాట్లాడుతూ 15 ఏళ్లుగా దేశంలోనే కాకుండా, ఇతర దేశాల్లోనూ యోగాను అభ్యసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, జిల్లా అటవీ అధికారి వి.ప్రభాకరరావు, ఫారెస్ట్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



యోగాంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఇఒ వాసుదేవరావు

యోగాతోనే ఆరోగ్యం

యోగాతోనే ఆరోగ్య యోగం ఉంటుందని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక ట్రైనింగ్ కళాశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా ప్రొటోకాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగా విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బి.కల్పన, జిల్లా కార్యవర్గ సభ్యులు సుజాత, విజయానంద్, గిరికృష్ణ మోహన్, స్వామినాథన్ పాల్గొన్నారు.

గోకవరం : మండలంలోని గుమ్మళ్ల దొడ్డి జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం యోగాంధ్రను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. యోగా డేలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నల్లజర్ల : పార్ట్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం దూబచర్ల గ్రామంలోని శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్ట్ ఇండియా జాతీయ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎంపిడిఒ సింహాద్రిరావు, గ్రామ సెక్రటరీ సిహెచ్.అలేఖ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ యోగా గురువులు జాహ్నవి, ఝాన్సీ వివిధ యోగాసనాలు సాధన చేయించారు.

ప్రజలంతా భాగస్వాములు కావాలి

కడియం : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, శనివారం ఉదయం ఆరు గంటల నుండి కడియం మండలం అంతటా జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ కె.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 269 ప్రదేశాల్లో యోగా ట్రైనర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

సీతానగరం : మండలంలోని పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరగనున్న యోగ అభ్యసనం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపిడిఒ భారతి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



పుష్కరవనంలో యోగా సాధన చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు

యోగా దినోత్సవాన్ని ఏర్పాట్లు పూర్తి

రాజమహేంద్రవరం : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం స్థానిక బైపాస్ రోడ్‌లో గల డిఎంహెచ్ స్కూల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. శనివారం ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు జరిగే యోగాదినోత్సవ కార్యక్రమాల్లో విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటారన్నారు. ఆయన వెంట హెచ్ఎం ఎస్.రవికుమార్, సిఆర్ఎంటి జయంతి శాస్త్రి, వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు లావేటి ప్రభాకరరావు తదితరులున్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై దాడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం, కరప

మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,330 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు నమోదు చేసినట్లు తెలిపారు.

కరప నడకుదురు శివారులో పేకాట శిబిరంపై శుక్రవారం ఎస్ఐ తోట సునీత సిబ్బందితో దాడి చేసి పేకాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8,220 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం, జగ్గంపేట

ఆత్రేయపురం రేవు సెంటర్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఇద్దరు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా అధికంగా మద్యం తాగినట్లు నిర్ధారణ కావడంతో వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

తాగి వాహనాలు నడుపుతున్న 21 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరచగా 12 మందికి రూ.పది వేల చొప్పున జరిమానా విధించారని, ఏడుగురికి మూడు రోజుల జైలు శిక్ష, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పాత కక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిపై కొందరు వ్యక్తులు దాడి చేసిన కేసులో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జ్ ఎస్ఐ ఎంవివి.రవీంద్రబాబు శుక్రవార తెలిపారు. వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని సోమి దేవరపాలెంకు చెందిన గుర్రాల సత్యనారాయణను అదే గ్రామానికి చెందిన పువ్వల శ్రీనివాసరావు, ఉందుర్తి ఏడుకొండలు, చుట్టుగుళ్ళ విజయ్, మట్టా సతీష్ దారి కాచి దాడి చేశారని సత్యనారాయణ ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయగా, అలాగే అదే సంఘటనకు సంబంధించి పువ్వల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్రాల సత్యనారాయణ అతని కుమారుడు లోవరాజులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

ప్రజాశక్తి-నల్లజర్ల

తాడేపల్లిగూడెం మండలం ఆరుగొల్లు గ్రామానికి చెందిన తన కుమార్తె అదృశ్యమైందని తండ్రి రాజు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చదువు పూర్తవడంతో అమ్మమ్మ గ్రామమైన ఘంటా వారి గూడెంలో ఉంటుందని, ఈనెల 16న ఇంటి నుంచి బయటకు వెళ్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో గాలించామని, అయినా ఆచూకీ దొరకలేదని తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

వివాహిత మృతిపై కేసు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వివాహిత మహిళ ఉరేసుకుని మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నిడదవోలు మండలం మునిపల్లి గ్రామానికి చెందిన సంధ్య, మండలంలోని మోర్త కు చెందిన నాగేశ్వరరావుతో 2020 లో వివాహమైంది, వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంధ్య, నాగేశ్వరావు మధ్య శుక్రవారం వివాదం చోటు చేసుకుంది. మనస్థాపానికి గురైన సంధ్య(22) భర్త ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తండ్రి కారింకి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ తెలిపారు.

మరిడమ్మ ఆలయంలో పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారికి శుక్రవారం స్వర్ణ, రజిత పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేద పండితులు, ఆసాదులు ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికీ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసాదులు రాయి నాని, రామచంద్ర ప్రసాద్, వేద పండితులు ఎన్‌వి.అవధాని, శంకర్, సిబ్బంది ఎస్.రమణ, వరహాలు, శివ, క్రాంతి పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి సత్ప్రవర్తన, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పెద్దాపురం ఎస్ఐ వి.మౌనిక అన్నారు. శుక్రవారం స్థానిక సాగర్ జూనియర్ కళాశాలలో ఆమె విద్యార్థులకు చట్టాలు, సత్ప్రవర్తన, ప్రస్తుత సమాజంలో సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణకు ప్రతి విద్యార్థి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, బాలికలు రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలకు రక్షణగా ఉన్న యాప్‌లపై వివరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ఎం.అచ్యుతరామయ్య, కరస్పాండెంట్ పి.శ్రీదేవి పాల్గొన్నారు.

ఆదిత్యలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎఐ టూల్స్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ టెక్నిక్స్ అనే అంశంపై రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైందని ఆదిత్య విద్యాసంస్థల డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటిరోజున, బెంగుళూరు అలయన్స్ యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.సెంతామరైకన్నన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల రీసెర్చ్ స్కిల్స్ పెంపొందించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతను విపులంగా వివరిస్తూ ఎఐ ఆధారిత ఉపకరణాలపై, హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్స్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, కో ఆర్డినేటర్ డార్టర్ ఎ.శరవణన్ పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడారు. విధి నిర్వహణలో రెవెన్యూ ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. రెవిన్యూ, పోలీసు శాఖలు 24 గంటలూ విధినిర్వహణ ఉంటారన్నారు. రిటైర్డ్ డిఆర్ఒ జితేంద్ర మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో సంఘీభావంతో కూడిన విధి నిర్వహణలో పని చేయాలన్నారు. పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం రిటైర్డ్ డిఆర్ఒ ఎమ్.జితేంద్ర, రిటైర్డ్ తహశీల్దార్లు ఎంఆర్‌కె.గణేశ్వరరావు,



చాగల్లులో రెవెన్యూ ఉద్యోగులు సత్కరిస్తున్న సిబ్బంది

సివి.సూర్యనారాయణ, కె.చంద్రశేఖర్ తదితరులను ఘనంగా సన్మానించారు. పలువురు రెవిన్యూ ఉద్యోగులకు జేసి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రెవెన్యూ వ్యవస్థ అందించే సేవలు, వాటి ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తహశీల్దార్ సునీతతో పాటు మండలంలోని పలు గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : చాగల్లు మండల కార్యాలయం వద్ద రెవెన్యూ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ఎం.మెరికమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ జెల్ జలీషా, పి.హరిబాబుల సేవలను గుర్తించి అభినందించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తహశీల్దార్ ఎం.కమల్‌సుందర్, ఎంఎల్ఎస్ఒ ఎవిఎస్.గోపాలకృష్ణ, ఆర్ఐ షేక్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : శిశువు భూమిపైకి వచ్చినప్పటి నుంచి చివరి శ్వాస వరకు ప్రతి వ్యక్తికీ రెవెన్యూ శాఖతో సంబంధం బాంధవ్యాలు ముడిపడి ఉంటాయని తహశీల్దార్ కనకదుర్గ అన్నారు. శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా



కలెక్టరేట్‌లో జరిగిన రెవెన్యూ దినోత్సవంలో మాట్లాడుతున్న జితేంద్ర

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు అవసరమైన అన్ని సేవలు రెవెన్యూ సిబ్బంది పక్రమంగా అందించాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన విఆర్ఒలు కెవి,.సత్యనారాయణ, బి.బంగారురాజులను శాలువా కప్పి సన్మానించారు. అలాగే పనిలో ప్రతిభ కనబర్చిన సూర్యారావు పాలెం, వడ్లూరు, వేలివెన్ను, సత్యవాడ విఆర్ఒలు, సత్యవాడ, తాడిపర్రు విఆర్ఎలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
ఫోటో రైట్ అప్: 20 ఉండ్రాజవరం ఫోటో 2:
విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న రెవిన్యూ సిబ్బంది.

నేడు తాగునీటి సరఫరా వేళల్లో మార్పు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో శనివారం తాగునీటి సరఫరా వేళల్లో మార్పు చేశామని ఎస్ఇ ఎంసిహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల మధ్య సమయంలో సరఫరా చేయనున్నట్లు తెలిపారు. సాధారణంగా ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య తాగునీరు అందేదని, శనివారం ఈ మార్పును ప్రజలు గమనించాలని కోరారు.

యోగాంధ్రకు వైద్య సిబ్బంది తరలింపు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి రెండు బస్సుల్లో 72 మంది వైద్య సిబ్బందిని విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి తరలి వెళ్లారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పి.కోమలి, డిపిఎంఒ డాక్టర్ శ్రీవల్లి, డివై డిఎంహెచ్ఒ డాక్టర్ కె.సుధాకర్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ బృందంలో 24 మంది వైద్యులు, 24 మంది స్టాఫ్ నర్సులు, 24 మంది ఫార్మసిస్టులు ఉన్నారన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య శాఖ తరుపున శనివారం ఎకెసి కళాశాల, హ్యాపీ స్ట్రీట్ వద్ద జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లు సందర్శన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని పలు అంగన్‌వాడీ సెంటర్లను ఐసిడిఎస్ సిడిపిఒ సంధ్యారాణి శుక్రవారం సందర్శించారు. గోకవరంలో అంగన్‌వాడీ సెంటర్-3, తంటికొండలో అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పిల్లలతో మమేకమై పనిచేయాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. సెంటర్లను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలన్నారు. వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకు ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్‌ను డెవలప్ చేయాలన్నారు. అనంతరం ఆమె సెంటర్లలో పిల్లలతో మాట్లాడారు. ఆమె వెంట సూపర్‌వైజర్ ఇందిరా రాణి, రంజిని, అంగన్‌వాడీ కార్యకర్తలు దుర్గా భవాని, రాజ్యలక్ష్మి ఉన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

స్థానిక ఎంపిపి స్కూల్-2లో ఐసిఐసిఐ తణుకు బ్రాంచ్ వారు విద్యార్థులకుఏ నోటు పుస్తకాలు, పలకలు, తెలుగు, ఇంగ్లీషు కాపీ పుస్తకాలు, పెన్సిళ్లు ఇతర విద్యా సామగ్రిని శుక్రవారం అందించారు. రూ.3వేల విలువ గల విద్యా సామగ్రిని అందించారని హెచ్‌ఎం ఎస్‌ఎల్‌వి.ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎన్‌వికె.ఫణితాగూర్, ఛీఫ్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి పంచాయతీరాజ్ విభాగం జాయింట్ సెక్రెటరీగా వీరబాబు

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి అధినేత జగన్ ఆదేశాల మేరకు వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా గోకవరానికి చెందిన సుంకర వీరబాబుని నియమించినట్లు మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సుంకర వీరబాబు మాట్లాడుతూ తనపై అభిమానంతో పదవిని కట్టబెట్టిన పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి, జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహంకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అన్నివేళలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



వైసిపి అధినేత జగన్‌తో వీరబాబు

చైతన్యనగర్‌లో క్షీణించిన పారిశుధ్యం

రెండు వేల జనాభాకు ఒక్కరే పారిశుధ్య కార్మికురాలు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మాధవరాయుడు పాలెం పంచాయతీ పరిధి చైతన్య నగర్‌లో పారిశుధ్యం పూర్తిగా క్షీణించింది. ఎక్కడ చూసిన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. దీనితో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలు చెత్త, ఇతర వ్యర్థాలతో పూడుకుపోయి తీవ్ర దుర్గంధాని వెదజల్లుతున్నాయి. కొన్నిచోట్ల మురుగునీరు పొంగి రోడ్లపైకి చేరుతోంది. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి. దోమల నివారణా మందు పిచికారీ చేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి కనీస చర్యలు కూడా ఇక్కన కానరావట్లేదు. పగలు ఈగల మోత, రాత్రులు దోమల వాతలతో కంటిమీద కునుకు లేకుండా రోగాలు బారిన పడుతున్నామని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 2వేల మంది జనాభా ఉంది. వీరికి కనీసం మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారు. వాటర్ ట్యాంకునకు



చెత్తతో పూడుకుపోయిన డ్రెయినేజీ

సంబంధించి, చెత్త సేకరణ, పారిశుధ్యపనులు నిర్వహణకు ఒక మహిళా పారిశుధ్య కార్మికురాలు మాత్రమే ఉంది. దీంతో పూర్తిస్థాయిలో ఆమె విధులు నిర్వహించలేకపోతోంది. దశాబ్దాల క్రితం పొట్టకూటి కోసం వలస వచ్చి ఇక్కడ జీవిస్తున్నామని, తమవి రెక్కాడితే గాని డొక్కాడని బతుకులని స్థానికులు చెబుతున్నారు. ఒక పక్క స్థానిక ఆంధ్ర పేపర్‌మిల్లు నుంచి వచ్చే పొగ, దుర్వాసన, ఇతర వ్యర్థాలతో ఇబ్బందులు పడుతున్నామని, మరో పక్క కాలనీలో శానిటేషన్ పనులు జరగక రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేపర్ మిల్లులోని బూడిదను సైతం ఇక్కడే డంప్ చేస్తున్నారని తెలిపారు. తాగునీటి పైప్ లైన్ పనులు పూర్తయినా ఇంటింటికీ మంచినీరు అందించడం లేదని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు స్పందించి శానిటేషన్ పనులను చేపట్టాలని, ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేయాలని, తరచూ ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని చైతన్య నగర్ ప్రజలు కోరుతున్నారు.



అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ

బహిరంగ ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, మడికి గ్రామ కాపురస్తులు **అత్తిలి రాముడు గారి కుమారుడు అత్తిలి వెంకట్రావు గారు** నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు **ది. 23-02-2015** సం॥రం తేదీన క్రయం పొంది **శ్రీ ఆలమూరు ఎస్.ఆర్.ఓ.లో ద.నెం. 277/2015** రుగా రిజిష్టరీ కాబడిన క్రయ దస్తావేజు రీత్యా మడికి గ్రామం తాలూకు స.నెం. 194/8 రులో య. 0-03 ట్లు స్థలం నా క్లయింటుకు సంక్రమించినది. నా క్లయింటు **ది. 20-04-2025** సం॥రం తేదీన సదరు పైన తెలిపిన ఒరిజినల్ క్రయ దస్తావేజును తీసుకుని మడికి గ్రామం నుండి ఆలమూరు వెళ్ళుచుండగా దారి మధ్యలో సదరు దస్తావేజు బ్యాగుతో సహ పడిపోయినదని నా క్లయింటు నాకు తెలియపర్చినారు. కావున సదరు దస్తావేజుపై ఎవరైనా ఎలాంటి లావాదేవీలు జరిపిన సదరు లావాదేవీలు చెల్లనేరవని, ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఎస్.కె.షరీఫ్, అడ్వకేట్
ఆలమూరు, ఆలమూరు మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9849160038

వికలాంగులకు ఆసరాగా భవిత కేంద్రాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాలు వికలాంగులకు ఆసరాగా నిలుస్తున్నాయని, ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నాయని రాష్ట్ర సహిత విద్య రాష్ట్ర పరిశీలకులు అబ్దుల్ ఘని అన్నారు. స్థానిక తాడితోటలో గల భవిత ఉప కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందజేస్తున్న వివిధ సౌకర్యాలను పరిశీలించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రంలో పనిచేస్తున్న ఐఇఆర్‌టి టీచర్లతో మాట్లాడారు. వారి సేవలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రికార్డులు అప్‌డేట్‌గా ఉండాలన్నారు. ఆయన వెంట జిల్లా సహిత విద్య కో-ఆర్డినేటర్ ఎన్.కనకబాబు, ఐఆర్ టీచర్ చిట్టి, తదితరుల్గున్నారు.

రామకృష్ణంరాజుకు బత్తుల పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో చిన్నకొండేపూడికి చెందిన దెందుకూరి రామకృష్ణంరాజు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి దగ్గర వైద్యం పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి శుక్రవారం రామకృష్ణంరాజు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. రామకృష్ణంరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గాబ్రియేల్ మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం హేలాపురి న్యూస్ విలేకరిగా పనిచేస్తున్న తిగురుపల్లి గాబ్రియేల్ అనారోగ్యంతో శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి పలువురు విలేకర్లు సంతాపం తె లిపారు. అనారోగ్య కారణంగా మూడు రోజులుగా ఆయన రాజమహేంద్రవరంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. ఆయన పదేళ్లుగా హేలపురి పత్రికలో పనిచేస్తున్నారు. ఆయన కుటు

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వన్ ఎర్త్ వన్ హెల్త్ కాన్సెప్ట్ పై స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రం ఆవరణలో శుక్రవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, కలెక్టర్ పి.ప్రశాంతి హాజరయ్యారు. ముగ్గులను తిలకించి, మహిళలను అభినందించారు. ఈ పోటీల్లో పలువురు అధికార, అనధికార, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఆర్.సంధ్యారాణి, నిర్మల, భీమా బాయి, విజేతలుగా నిలిచారని జిల్లా ఇన్‌ఛార్జి ఐసిడిఎస్ పీడీ బి.శశాంక తెలిపారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యానాం

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు అన్నారు. స్థానిక కనకాల పేట కామిశెట్టి వరప్రసాదరావు నాయుడు ఉన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ కట్టా సుబ్బరాజు మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగతం చేయాలన్నారుమాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల శాంతి, నళినిపాల్గొన్నారు.

ఉద్యోగమేళాకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

యానాం రీజెన్సీ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యోగ మేళాకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు హెచ్.ఎం.ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ లోని వివిధ ఆసుపత్రుల్లో ఉద్యోగాల కోసం ప్రాథమిక షార్ట్ లిస్టు చేయడానికి గాను దరఖాస్తులుస్వీకరిస్తున్నట్టు తెలిపారు. రీజెన్సీ విద్యాసంస్థలలో చదివిన పూర్వ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు. స్థానిక రీజెన్సీ హైస్కూల్, కళాశాల ప్రాంగణంలో ప్రతి శని, ఆదివారాల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రీజెన్సీ విద్యా సంస్థల్లో అధునాతన సాంకేతిక అంశాలపై ప్రైమరీ తరగతుల నుంచే శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. 5వ తరగతి నుంచి అన్ని క్లాసులలో కత్రిమ మేధపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.

వేధింపుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

వద్దులు నిర్లక్ష్యానికి,నిరాదారణకు గురవుతున్నారని సమాకాలీన సామాజిక, ఆర్థిక పరిస్థితులు వద్దులకు శాపంగా మారాయని సీనియర్ సిటిజన్ల హక్కులను, కుటుంబసభ్యులతో పాటు సమాజం కూడా గుర్తించాలని పలువురు పేర్కొన్నారు.శుక్రవారం ప్రపంచ వద్దుల వేధింపుల నివారణ అవగాహన రోజును పురస్కరించుకుని స్థానిక సబ్ కోర్టులో యానాం న్యాయ సేవాసమితి (యానాం లీగల్ ఎయిడ్ కౌన్సిల్) ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు వారికుద్దేశించిన చట్టాలు,హక్కులు గూర్చి వివరించారు. వద్దుల సంక్షేమం, తల్లిదండ్రుల పోషణ చట్టం-2007 తదితర చట్టాలపై అవగాహన కల్పించారు.

పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని చినకొండేపూడి పంచాయతీ రాజుపాలెం ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో సిపిఐ ఎంఎల్ నాయకుడు పలివెల వీరబాబు తన సొంత నిధులతో నోటు పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు హెచ్‌ఎం ప్రసన్నకుమార్, ఉపాధ్యాయురాలు ఎస్.రూప చేతుల మీదుగా పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, EAST GODAVARI DISTRICT AT RAJAMAHENDRAVARAM
Crl.M.P. No.101/2024 in C.R.P.S.R. No.2738/2024

Between:
Pilli Venkataramana ...Petitioner
and
Munnangi Allreed & others ...Respondents
To:
R3: Munnangi Praveen Kumar, S/o. Late Kasulu Christan, R/o. D.No.3-78/2, Patha Gaigolupadu, Kakinada Rural

పై నెంబరు పటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**27-06-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

D.కరుణాకర్ రాజు
K.సాయిరామకృష్ణ
Ch.కనకాచారి
న్యాయవాదులు, రాజమహేంద్రవరం
సెల్: 9948599037

సేల్ నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 45/2022, O.S. 38/2011

Between:
DHr: కక్కిరాల వెంకట జగన్ మోహనరావు, S/o. అప్పలరాజు, 53 సం॥లు, వ్యవసాయం, సా॥ గూటాల, పోలవరం మండలం, KPCJC.
Vs
JDr: షావుకారు సింహాచలం, S/o. వెంకట్రావు, 49 సం॥లు, పు॥, డో.నెం. 16-12-35, కాంట్రాక్టర్, మండల ప్రజాపరిషత్ వెనుక, శ్రీనివాసపురం, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, KPCJC.

పై నెంబరు EP పిటిషనులో JDr నకు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపిననూ JDr నోటీసులు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు EP పిటిషనులో JDr కు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 30-6-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్ననూ తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున EP పిటిషను తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

N.RAVI BABU
Advocate, Kovvur
కొవ్వూరు
ది.19-6-2025 Cell: 9908259687

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమండ్రి
I.P. No. 14/2025
జనరల్ నోటీసు

Between:
సురేష్‌కుమార్ జైన్, S/o. చంపాలాల్ జైన్, రాజమండ్రి **-పిటీషనరు**
మరియు
1. విట్టూరి సత్తిబాబు, S/o. సత్తెయ్య, మెయిన్‌రోడ్, గొల్లలమామిడాడ.
2. విట్టూరి రాజు, S/o. సత్తెయ్య, గొల్లలమామిడాడ.
3. మట్టపల్లి కిరణ్, S/o. శ్యామ్, గుండువారి వీధి, రాజమండ్రి.
4. సూర్యనారాయణ, బాలకృష్ణ జ్యూయలర్స్, రాజమండ్రి.
5. సంబాజి షిండె, S/o. శివాజి షిండె, రాజమండ్రి.
6. ముద్రగడ బబ్లూ, S/o. బాబు, రాజమండ్రి
7. అంబాలాల్ జైన్, S/o. కేస్ హరిబల్ జైన్, రాజమండ్రి **-రెస్పాండెంట్లు**

జనరల్ నోటీసు

పైన తెలిపిన I.P. No. 14/2025 లో పిటిషనరు - Debtor Insolvency పిటిషను దాఖలు చేసిన పిటిషన్‌లో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 10-7-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై వారికి గల ఆక్షేపణలు స్వయముగా గాని లేదా వారి తరపున ప్లీడరు గారి ద్వారా గాని తెలియపరచుకొనగలరు.

(By Order of the Court)

CHALLA DURGA PRASAD RAO
CHALLA CHANDRA SEKHAR
CHALLA N.V.BHARATHI
Advocates & Notary
రాజమండ్రి Rajahmundry
ది.19-6-2025 Cell: 9966674555

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 16/2025

Between:
Raja Ramesh, S/o. Mahalakshmi Rao, D.No. 13-12-16-3, R/o. Kotilingalapeta, Rajahmundry, Rajahmundry Mandal, E.G.Dist., ***...Petitioner***
AND
1. Munganda Subba Lakshmi, W/o. Rambabu, R/o. Lakshmi Residency Apartment, Near Petrol Bunk, Sri Rampeta, Palakollu, W.G.Dist.,
2. Nandhiwada Anantha, W/o. Srinu, R/o. Lakshmi Residency Apartment, near Petrol Bunk, Sri Rampeta, Palakollu, W.G.Dist.,
3. Pentapati Rajesh, S/o. Gurunatham, R/o. D.No. 13-10-11/4, Kotilingalapeta, Rajamahendravaram, E.G.Dist.,
4. Krovidi Lakshmi, W/o. Satyanarayana, R/o. D.No. 13-15-61/18, Kotilingalapeta, Rajamahendravaram, E.G.Dist.,
5. Pentakota Satyaveni, W/o. Srinivas, R/o. D.No. 13-12-27, 4th Street, Kotilingala Peta, Rajamahendravaram, E.G.District.
6. Nandhiwada Venkatalakshmi, W/o. Srinivas, R/o. D.No. 13-12-14/2, 5th Street, Kotilingala peta, Rajamahendravaram, E.G.Dist.,
7. Krovidi Nagamani, W/o. Rama Krishna, R/o. 4th Street, Kotilingala Peta, Rajamahendravaram, E.G.Dist.,
8. Pothala Venkateswara Rao, S/o. Konadala Rao, R/o. Sri Vinayaka Temple Street, Anand Agency Colony, Rajamahendravaram, E.G.Dist,
9. Pentapati Uma, W/o. Nageswara Rao, R/o. Satyavathi Nagar, Tadepalligudem W.G.Dist.,
10. Kodati Bhanu Kishore, S/o. Venkata Ramana, R/o. D.No. 113-2-618, Rajesh Housing Board Colony, Rajamahendravaram, E.G.Dist.,
11. Kandavelli Srinu, S/o. Venkateswara Rao, R/o. Sundharaiah Colony, Srungavriksham, W.G.Dist.,

...Respondents

జనరల్ నోటీసు

పై గ్రంథములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 23-7-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

తోట వేంకటేశ్వరరావు
కొలసాని కనకదుర్గ
తోట పవన్‌కళ్యాణ్
రాజమండ్రి అడ్వకేట్స్, కొవ్వూరు
20-6-2025 సెల్: 7396917878

ఆరోగ్యవంతమైన యువత రక్తదానం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆరోగ్యవంతమైన యువత రక్తదానంతో కొందరి ప్రాణాలు నిలపవచ్చని ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు అన్నారు. యాసలపు సూర్యారావు వర్ధంతి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదంలో ఉన్నవారి ప్రాణాలను కాపాడ వచ్చున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త సందక శ్రీను మాట్లాడుతూ సూర్యారావు పేరుమీద ప్రతి ఏటా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా సూర్యారావు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ సభ ప్రారంభానికి ముందు యాసలపు సూర్యారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్త సేకరణ జరిపారు. రక్త దాతలకు మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి వ్యవస్థాపకులు దేవత రాజేష్ కుమార్ పౌష్టికాహారం అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు చౌదరి, డి.గంగాధరుడు, డాక్టర్ తాళ్లూరు శేఖర్, డాక్టర్ గీత, విశాల్ అనూష వీరమణి మహాలక్ష్మి, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి కుమార్, కేదారి నాగు, నీలపాల సూరిబాబురాజు, గరగపాటి పెంటయ్య పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది

అల్లవరం మండలం, దేవగుప్తం, అరవచెరువు గ్రామానికి చెందిన గోసంగి భవాని, W/o. రాజేంద్రప్రసాద్ కు చెందిన **J8426943** నెంబరు కల పాస్‌పోర్ట్ పడిపోయినది. జిరాక్స్ నిమిత్తము 5 జూన్ 2025న దేవగుప్తం నుండి అల్లవరం వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: గోసంగి భవాని,
W/o. రాజేంద్ర ప్రసాద్, దేవగుప్తం,
అరవ చెరువు, అల్లవరం మండలం- 533217,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ :8897693737